క్లుప్తంగా

10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక


అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డితో టీడీపీ నాయకులు

మేదరమెట్ల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించేందుకు టీడీపీ నాయకులు వెల్లువలా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీ నాయకుడు నల్లమల అజిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చినహనిమి రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

జగనన్న గెలుపు పేదవర్గాల గెలుపు


వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మేదరమెట్ల: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలు పెత్తందారులకు, పేదవర్గాలకు మధ్య జరుగుతున్నాయని, పేదవర్గాలు ఒక్కటై జగనన్నను గెలిపించుకుంటే పేదవర్గాలు గెలుపుగా చూడవచ్చని బాపట్ల జిల్లా ఎమ్మార్పీస్ ఇన్‌చార్జి ఆలూరి చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లను చైతన్యం చేయడంకోసం మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య పిలుపు మేరకు రెండడోసారి సీఎం జగన్‌ను చేసుకోవడం కోసం నియోజకవర్గంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాట తప్పారని చంద్రబాబు మోసపు మాటలు పేదవర్గాలు నమ్మే పరిస్థితి ఒక్కపై లేదన్నారు. రానున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, అలాగే బాపట్ల ఎంపీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలించేందుకు గాను ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కొరిశపాడు, సంతమాగులూరు మండల అధ్యక్ష్యులు తాడిపత్రి రాజు, జరాసాంగ్స్ మాదిగ, వైఎస్సార్ సీపీ నాయకుడు సీహెచ్ రమేష్, పూనూరు అజయ్‌కుమార్, మురళి, అశోక్, శోభన్‌బాబు, రవి తదితరులు ఉన్నారు.

సంతమాగులూరులో మోస్తరు వర్షం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సంతమాగులూరు మండలంలో సోమవారం సాయంత్రం ఒక మోస్తరుగా వర్షం పడింది. కొంతసేపు ఈదురుగాలు వీచి వర్షం పడింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. గత వారం రోజుల నుంచి 45 డిగ్రీలతో భానుడి ప్రతాపానికి గురై విలవిల్లాడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం



సంతమాగులూరు (అద్దంకి): మండలంలోని ఏల్చూరు గ్రామంలో మంగళవారం ఖాదర్ మస్తాన్ బాబా ఆలీషా కదిరి ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు షేక్ మొహుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దానిలో భాగంగానే ఈ సంవత్సరం ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేక రోజుల్లో పేదలకు నిత్యావసరాల పంపిణీ, రక్తపరీక్షలు చేస్తుంటామని చెప్పారు. ఉరుసు మహోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వారు హాజరయ్యారు.

పర్చూరులో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం

- బాలాజీ గెలుపు కోసం పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం

మార్టూరు/చినగంజాం/కారంచేడు/యద్దనపూడి: పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ల గెలుపు కోసం మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మార్టూరులోని ముస్లిం కాలనీలో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, సులేమాన్, కొండ మస్తాన్, గడ్డం మస్తాన్ వలి ఆధ్వర్యంలో డమ్మీ ఈవీఎంల ద్వారా వైఎస్సార్ సీపీ ఓటు వేసే విధానం గురించి ఓటర్లకు అవగాహన కల్పించారు. కోలలపూడి గ్రామంలో మాజీ సర్పంచి కందిమళ్ల వెంకటేశ్వర్లు, సూరగాని గంగారావుల ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ అభ్యర్థి బాలాజీని గెలిపించాల్సిందిగా ప్రచారం చేశారు. వలపర్ల, ద్వారకపాడు గ్రామాల్లో రెండు గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. రాజుపాలెం గ్రామంలో పోలురాజు, ఆనంగి సత్యనారాయణ, తిరుపతి వెంకటకృష్ణ తదితర నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు..

ప్రతిపక్ష టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికల పర్వ కొనసాగుతూనే ఉంది. ఇసుక దరిశ సర్పంచి సత్తెనపల్లి నారాయణమ్మ మాజీ సర్పంచి శివరాత్రి సుబ్బారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు మేరువ కోటయ్య, గిరిబాబు, తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ కుటుంబాలు


యడం బాలాజీ సమక్షంలో పార్టీలో చేరిన మార్టూరు మద్ది సీతాదేవి కాలనీవాసులు

అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. మార్టూరు మద్ది సీతాదేవి కాలనీకి చెందిన 15 కుటుంబాల వారు పార్టీ నాయకులు ఉప్పపాటి అనిల్ తమ్మలూరి సురేష్ పెద్ద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. బాలాజీ వారికి సాదరంగా శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శక పాలన అందజేసిన జగనన్నకు ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని వైఎస్సార్ సీపీ నాయకులు ఓటర్లను కోరారు. మంగళవారం రాత్రి చినగంజాం మండలంలోని మున్నం వారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, గ్రామపార్టీ కన్వీనర్ నల్లమోపు జయసింహారెడ్డి,


కొల్లావారిపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బాలాజీ సతీమణి హరిత

బాలిరెడ్డి, ఆసోది గోపాల రెడ్డి, రఘురామరెడ్డి, బేతాళ మునిరత్నం, గోపి, యలమంద, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

ఇంకొల్లు గ్రామ పరిధిలోని హనుమోజీ పాలెం, కృష్ణనగర్ గ్రామాల్లో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని గెలిపించాలని యడం బాలాజీ సోదరి లక్ష్మి, పర్చూరు మండలం కొల్లావారిపాలెం గ్రామంలో బాలాజీ సతీమణి యడం హరిత ఓటర్లను అభ్యర్థించారు.


మార్టూరు ముస్లిం కాలనీలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పార్టీ నాయకులు


మున్నం వారిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వృద్ధురాలికి ఓటు ఎలా వేయాలో వివరిస్తున్న బాలాజీ సోదరి లక్ష్మి

బాలనాగేంద్రస్వామికి బాలాజీ పూజలు


బాలనాగేంద్రస్వామికి పూజలు చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

ఆదిపూడి (కారంచేడు): కరుణించి ఆదుకోవయ్యా బాలనాగేంద్రస్వామి అంటూ పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఆదిపూడి గ్రామంలో కొలువైన బాలనాగేంద్ర స్వామి వారి తిరునాళ్లను పురస్కరించుకొని భక్తుల కోరిక మేరకు గ్రామంలోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మంచి విజయాన్ని పొందేలా దీవించమని ఆయన స్వామి వారికి పూజలు చేశారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, భరణి నక్షత్రం, అమావాస్య తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం


తమ్మవరంలో ప్రచారం చేస్తున్న హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి


ఎస్ఎల్ గుడిపాడులో ప్రచారంలో చేస్తున్న త్రివేణ్‌కుమార్‌రెడ్డి


బైటమంజులూరు ప్రచారం చేస్తున్న నందిగం బేబిలత

- ప్రచారంలో హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

మేదరమెట్ల/బల్లికురవ: జగనన్న పాలనలోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాయని తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం కొరిశపాడు మండలంలోని అనమనమూరు, తమ్మవరం, పీ.గుడిపాడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ప్రచార కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి జగనన్న పాలనలో అందుతున్న లబ్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకు వచ్చిన నాయకులను పూలమాలలు, శాలువాలతో సాదరంగా ఆహ్వానించిన గ్రామస్తులు తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరుతూ గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అనమనమూరు, తమ్మవరంలో పానెం చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పీ.గుడిపాడు గ్రామంలో హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

- అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి మేనల్లుడు బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామంలో ఇంటంటా ప్రచారంతో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నెల 13న జరిగే ఎన్నికల్లో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డికి బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్‌నొక్కి ఆశీర్వదించాలన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అంజలి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాముల పల్లి వెంకటేశ్వర్లు, స్థానిక నేతలు మల్లవరపు కృష్ణారెడ్డి, మూరబోయిన కొండలు, వీరరాఘవులు, బూసా వెంకటేశ్వర్లు, రావులపల్లి నరసయ్య పాల్గొన్నారు.

జే.పంగులూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థులు గెలిపించాలని పానెం చిన హనిమిరెడ్డి సోదరి రాజ్యలక్ష్మి, బాపట్ల ఎంపీ అభ్యర్థి అభ్యర్థి నందిగం సురేస్ సతీమణి బేబిలత ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని అలవలపాడు, చందలూరు, బైట మంజులూరు గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బట్రాజుల సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ చక్రవరం జ్యోతి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు రవీంద్ర, బీసి సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, చక్రవరం తిరుమలరాజు, రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ నన్నేసా తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లను ఫ్యాన్ గుర్తు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న రాజ్యలక్ష్మి

చేనేతలను ఆదుకున్న ప్రభుత్వమిది


కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత

- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ సతీమణి గీత, సోదరి సుధారాణి

చీరాల టౌన్: రాష్ట్రంలో చేనేతలను ఆదుకున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ భార్య కరణం గీత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయతీలో కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఓటరును ఆప్యాయంగా పలుకరించి ప్రభుత్వ హయాంలో ప్రతీ కుటుంబానికి జరిగిన మేలు, అభివృద్ధిని వివరించారు. నియోజకవర్గంలో ఐదేళ్లలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన సేవలందించామన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా సుపరిపాలన అందించామన్నారు. ప్రజలు ఆశీర్వదించి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో సీనియర్ నాయకులు గోలి ఆనందరావు, బిట్రా శ్రీను, వి.వెంకటేశ్వర్లు, జి.సుధాకర్, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, మహిళా విభాగం రాష్ట్ర సెక్రటరీ మల్లెల లలిత, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, దావూద్‌వలి, నాగమల్లి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న గోరంట్ల సుధారాణి

కార్మికుల సంక్షేమానికి కృషి చేసింది జగనన్నే


ఐఎల్‌టీడీ కంపెనీ వద్ద ఓట్లు అభ్యర్థిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్


విజయనగర్‌కాలనీలో గ్రామస్తులతో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

- అండగా ఉండండి కార్మికులకు అన్ని విధాలా తోడుంటా
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల: కార్మికులు, కర్షకులకు అండగా నిలిచి కార్మికుల సంక్షేమానికి కృషి చేసింది సీఎం జగనన్నే అని.. కార్మికులందరూ వైఎస్సార్ సీపీని ఆదరించి అండగా నిలిస్తే తాను అన్నీ వేళలా కార్మికులకు అండగా ఉంటానని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ హామీ ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని ఐఎల్‌టీడీ కంపెనీ వద్ద కార్మికులను నేరుగా కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రతి కార్మికుడికి అండగా నిలిచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించింది సీఎం జగన్ మోహన్‌రెడ్డేనన్నారు. కార్మికుల సమస్యలను ఆయా యాజమాన్యాలతో పాటుగా తమ ప్రభుత్వంలోని మంత్రులతో చర్చలు జరిపి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి అండగా నిలిచారన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో కార్మికులు అందరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అనీల్, మొగిలి బాబ్జి, రాఘవ, వాసిమళ్ల బ్రదర్స్ తదితరులు ఉన్నారు.

- విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలో గ్రామంలోని నాయకులు, ప్రజలతో ఆత్మీయ సమావేశంతో పాటుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి బృహత్తర పథకాలు అందించిన సీఎం జగనన్న మళ్లీ సీఎం అయితేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వేటపాలెంలో ..

వేటపాలెం మండలం పుల్లారిపాలెం పంచాయతీ పరిధి బచ్చులవారిపాలెం గ్రామంలో కరణం వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బచ్చుల బంగారు బాబు, చప్పిడి వెంకటస్వామి, పెరుగు శ్రీనివాసరావు, బచ్చుల వెంకట్రావు, చప్పిడి రామచంద్రరావు, తలారి రాజు, పలగర్ల శేషయ్య మహిళలు పాల్గొన్నారు.

విభేదాలు మరచి పార్టీ కోసం పనిచేద్దాం


నాయకులతో మాట్లాడుతున్న రామనాథంబాబు

పర్చూరు (చినగంజాం): విభేదాలు మరచి ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోతుకట్ల గ్రామంలో మంగళవారం రాత్రి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, మే 13న పోలింగ్ రోజున 3 వ నెంబర్‌లో ఉన్న ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఓటు వేయాలని సూచించారు. గ్రామంలో గ్రూపులుగా ఉన్న పలు కుటుంబాలకు సంబంధించిన నాయకులతో ఆయన స్వయంగా మాట్లాడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, జూన్ 4 తరువాత ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం సమస్యలను పరిష్కరించుకుందామని వారికి సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యర్రా శ్రీహరి, కళ్లం వీరారెడ్డి, వై హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు రూబెన్, కలవకొల్లు వెంకటస్వామి, కోండ్రు పవన్, గండికోట పుల్లయ్య, నరసింహారావు, పోతుకట్ల, కొమర్నేని వారిపాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం..


వెంకట సుబ్బయ్యపాలెంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరాం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: నియోజకవర్గ పరిధిలోని సముద్రతీర గ్రామాలైన మత్స్యకారులకు తాము ఎప్పుడు అండగా ఉంటాం మని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి హామీ ఇచ్చారు. మండలంలోని పుల్లరిపాలెం పంచాయతీ వెంకట సుబ్బయ్యపాలెం, ఊటుకూరి సుబ్బయ్యపాలెం గ్రామాల్లో మత్స్యకారులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని రాములవారి దేవస్థానంలో పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు అత్యధికంగా లబ్ధి చేకూర్చింది జగన్ ప్రభుత్వంలోనే అని గుర్తు చేశారు. జగనన్న వస్తేనే మళ్లీ సంక్షమం అమలవుతాయని చెప్పారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరణం వెకంటేష్‌కి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందిగం సురేష్‌కి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, గ్రామ పెద్దకాపులు ఊటుకూరి శ్రీను, కాటం నాగయ్య, పల్లేకారి శెట్టి, మినంగారి అంకయ్య, పలేకారి శ్రీరాములు, బాసంగారి రాములు, ఊటూకూరి చిన్నసుబ్బయ్య, కాటం శ్రీరాములు, కోడూరి అంజయ్య, కోడూరి వెంకట సుబ్బారావు, కోడూరి శ్రీను, కోడూరి వెంకట్రావు, కోడూరి రాంప్రసాద్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com